క్షణం తండ్రీ కొడుకులు ఒకర్నొకరు అలాగే రెప్పవాల్చకుండా చూసుకున్నారు. ఇద్దరి మనసులు ఆర్ద్రమైనాయి.

విశ్వనాథం వ్రాసిన ఉత్తరం చాలా కలత బెట్టింది రమణను !

మామూలుగా వచ్చే ఉత్తరాల్లా గాకుండా, యింతవరకు తన జీవితాన్ని, కొన్ని సందర్భాల్లో, తన ప్రవర్తనను, మళ్లీ పునరాలోచించుకోమని, ఆ అవసరాన్ని పరోక్షంగా సూచిస్తున్నట్లు అనిపించింది

అంతదాకా ఎందుకు, క్షణం స్తభీంకృతుడే అయినాడు ఆ తర్వాత, తన ఆఫీసు, సహ ఉద్యోగులు, యివన్నీ మదిలో మెదిలి, తేరుకుని ఉత్తరం చదవటానికి ఉద్యుక్తుడయ్యాడు

" యిదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే, కనీసం నీ చర్యవల్ల కలిగే ఫలితం యిన్నాళ్ళకు యింత దారుణంగా పరిణమిస్తుందని ఆనాడు నువ్వు అనుకొని ఉండవు ఆయనైతే రిటైర్డు పోలీసు సూపర్నెంటే లోకానికి నిజానికి, ఆయనలో యిదివరకటి పులుపు చావలా ! గంభీరంగా చూస్తూ, నిండుగా ఉన్న తెల్లని మీసాలు అలా తమాషాగా, షోగ్గా మెలిత్రిప్పుకుంటూ, మీ యింటి వరండాలో ఆయన పచార్లు చేస్తుంటే ఆదర్పం, ఠీవి, అడుగులు వెయ్యటం యివన్నీ ఆయన ఒకనాటి, వృత్తికి నిదర్శనాలు అయినా అవే జ్ఞాపకాలు గూడ !"

ఒక్కసారి రమణ కళ్లముందు తన తండ్రి రూపం మెదిలింది ఆజానుబాహువైన ఆ మనిషి కళ్లల్లోకి సూటిగా చూస్తే, సూర్య కిరణాలంత వేడి, వాడి ఉండేవి మనిషి మాట్లాడినా అలాగే ఉంటుంది బాగా ఆలోచించి, నిదానించి, మరీ మాట్లాడుతాడు ఆయన ఒక నిర్ణయాని కొచ్చి, ఆ నిర్ణయం వెలిబుచ్చిం తరవాత దానికి తిరుగంటూ ఉండకూడదు ఉంటె సహించడు అది ఆయన మనస్తత్వం ! దాన్ని వృత్తిలో చాలా జాగ్రత్తగా కాపాడుకున్నాడు 'చండ ప్రచండుడు' అని పదుగురుచేత అనిపించుకున్నాడు రమణ కీనాటికీ ఒక్క సందేహం అలాగే మిగిలివుంది

ఆయనకున్న గుణాల్లో ఒక్కటైనా తనకు సంక్రమించిందా ? అని

" ఆయనకూ, నీకూ పోలికే లేదు ఏ విషయంలోనూ, ఒక్క దానిలో తప్ప ! ఆయన జీవితంలో యింతవరకూ ఏ పనిలోనూ—వృత్తిలో

గాని, ప్రవృత్తిలో గానీ—అపజయం విరుగడు. అలా అందరికీ రోజులు గడుస్తుయ్యి అన్నది అనుమానమే కానీ ఆయనకు అలానే గడిచింది, ఒక్క నీ విషయంలో తప్ప !"

తను ఏం చేశాడు ?

రవణ చిన్నప్పటినుంచీ ప్రేమగానే పెంచ బడ్డాడు లందుకు కారణమూ ఉంది

తల్లి లేదు రవణకు, మూడేళ్లప్పుడు—రవణ తల్లి లకస్మాత్తుగా చనిపోయింది

అందుకు బాధపడ్డది వెంకటరత్నంగారు మాత్రమే ! దానికి కారణమూ ఉంది

వెంకటరత్నంగారు, తనతోపాటు చదివే, ఒక అమ్మాయిని ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. అందుకు వెంకటరత్నంగారి తండ్రి, తల్లి అంగీకరించక వేరైపొయ్యారు

వెంకటరత్నంగారు యిలాంటి అవాంతరాలన్నీ వూహించుకునే, జాగ్రత్తపడ్డాడు నా అన్నవాళ్ళు లేని జానకిని తీసుకు వేరే కాపురం పెట్టారు చదువు మధ్యలో ఆగిపోయింది కొన్నాళ్ల అలాగే గడిస్తే ఎలా ఉండేదో గానీ, అలా గడవలా !

వెంకటరత్నంగారు, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగా సెలెక్ట్ అయ్యారు దాంతో ఆయన ధైర్యంతో పుంజుకుని, జీవితనావను మరింత వేగంగా, శ్రద్ధగా, మెళకువగా నడుప ప్రారంభించారు

అలా ఎంతోకాలం గడవలా !

జానకి, చనిపోయింది! అప్పటికి రమణకు మూడేళ్ళు !

అన్నిటికీ దూరమై, జీవిత సంగ్రామంలో ముందుకు పోతున్న వెంకటరత్నంగారికి జానకి లేని లోటు తెలిసి ఆయన అంతర్గతంగా జీవచ్ఛవమైపొయ్యారు

ఆయనకు మిగిలిం దేమిటి ?

ఒక్క మూడేళ్ల రమణ !

వాడి కిహ అన్నిటికీ తానేనన్న వూహ కలిగి ఏదో ఆర్ద్రత ఆయన్ను ఆవహించింది కర్కశముగా ప్రవర్తించాల్సిన ఆయన వృత్తిధర్మానికి రమణ పెంపకం ఆటంకమే అయినా, ఆయన బాధపడలా !

పైకి ఎంత గంభీరంగా, దయారహితంగా ఉన్నా, మనస్సుని మాత్రం ప్రేమ, వాత్సల్యం, ఆత్మీయతతో నింపుకున్నారు ఆయన !

రమణ తల్లి లేనివాడు అని ఆయన కనిపిస్తూ ఉండేది, రమణను చూస్తుంటే !

ఆయన ఆ భావం కొడుక్కి కలక్కూడదు అన్న వూహతో తల్లీ, తండ్రీ అన్నీ తానే అయి రమణను పెంచాడు

అందుకే, ఒకానొక సమయంలో యిద్దరూ తమ తమ పంతాలు నెగ్గించుకోవాలని పట్టు పట్టారు

ఇన్నాళ్లూ తను పెంచిన తీరును, చూపిన ప్రేమను పూతంగా తీసుకుని తన తెలివితేటలు, ఎదురులేని తన మాటను ప్రయోగించి, తన మాట నెగ్గించుకోవాలని వెంకటరత్నంగారు !

ఒక్కగానొక్క కొడుకుగా ఆయన చూపిన ఆప్యాయత, ప్రేమ ఆధారంగా, తనమాట నెగ్గించుకోవాలని రమణ ప్రయత్నించాడు.

"అదీ అంత విపరీతంగా పరిణమించేది కూడా కాదు ఇద్దరిలో ఎవరైనా మెలకువ చూపినట్లయితే ! కానీ యిద్దరికి అదే కొరవడింది ఈమధ్య ఒకసారి ఆయనతో మాట్లాడుతుంటే ఆయనే అన్నాడు మాటల సందర్భంలో,

విశ్వనాథం ! మావాడు నిజంగా, దయలేని వాడయ్యా ! కాకపోతే, ఇన్నాళ్లయింది, ఒక్కసారన్నా నా యోగక్షేమాలు, ఎలా ఉన్నాను ఏమన్నా ఆలోచించాడా ! తండ్రన్నమాటే వాడికి జ్ఞాపకం లేకుండా పోయింది

బొటబొటా కళ్ల నీళ్ళు జారినయ్

"అప్పుడు ఆయనను బాగా పరిశీలించా! నిజంగా ఆయన హృదయం, మారిందా, అందులో నిజాయితీ ఉన్నదా అని !

మీరైనా వెళ్లివస్తే బాగుండేది ! ఎంతైనా కొడుకు గదూ ?

నేనా ?

> ఒకతను వారపత్రికకు వ్యాసం వ్రాస్తూ "నేను యెందుకు జీవించాలి?" అని పేరు పెట్టి పంపాడు. వెంటనే తిరుగు జవాబు యిలా వచ్చింది. "మిత్రమా ! నీవు జీవించాలి. కారణం ఏమంటే నీవు వ్యాసం పోష్టుద్వారా పంపావుకనుక."
>
> న. చ. సత్యనారాయణాచార్యులు
> (తిరువూరు)

ఏం ? మీరే ! మీరు పోతే వాడు మటుకు మారడంటారా ? నేను ప్రశ్నించా.

నమ్మక మేమిటి ?

"ఆ ప్రశ్నకు నే నిజంగా ఆశ్చర్యపోయినాను ఇన్నాళ్లనించీ ఆయనకు నీమీద గల అభిప్రాయంలో నిన్ను నమ్మటానికి సంశయిస్తున్నాడంటే ఆశ్చర్య పడక చేసేదేముంది !

ఏం ? ఎందుకు మారడు ? వాడికి మాత్రం తండ్రిని, తన వున్నతికి కారణభూతుడనీ, తెలియదా ? వాడికి మాత్రం మీమీద ప్రేమ లేకుండా ఉంటుందా ! ఏదో ఆవేశంలో అలా వెళ్లిపోయాడే గానీ !

అంతేనంటావా ?

అక్షరాలా పెద్దవాళ్ళు, మీరే చొరవ తీసుకుని ఏమీ జరగనట్లు అన్నీ మర్చిపోవాలి గానీ, వాడితో మీకు పంత మేమిటండీ !

అంటే ! అంటే ! .. అయితే రేపు వెళ్తాను ! ఏమంటావు ? తండ్రీ కొడుకుల మధ్య తగూ లేమిటి ?

తప్పకుండా వెళ్లండి

అలాగే వెళ్తాను. రేపే పోతాను .... నువ్వు గూడా రారాదూ !

"ఎలాగైనా మీ యిద్దరి మధ్య ఈ సమయం లోనైనా సయోధ్య కూర్చాలని, ఇదే అదను అని నిశ్చయించుకుని, అలాగే ! వాడ్ని చూసి గూడ చాలారోజులైంది ఎలాగైనా చూసినట్లవుతుంది ! అని అన్నాను

అయితే యింకేం, రేపు ఏడింటికల్లా రా ! ఎనిమిది గంటల బండికి వెడదాం ! నేనీ లోపల అక్కడికి తీసుకెళ్లాల్సిన సామాన్లు అన్నీ సిద్ధం చేయిస్తాను

అలా మీ యిద్దరి మధ్య సన్నిహితత్వం కలుపుదామని ఆశించాను

కానీ సాధ్యపడలా !

నే రాను విశ్వనాథం ! అన్నాడు మీ నాన్న మర్నాడు, నే వెళ్లేసరికి ప్రయాణమై !

ఏం ? ఎందుకు రారు ? ఏం జరిగింది ? ఆత్రంగా అడిగాను

ఏముంది జరగటానికి ? యింతవరకూ జరిగింది చాలదూ ! యింకా ఏం జరగాలి ? నన్ను, నా మాటను కాదని, ఎగిరిపోయిన వెళ్లాడే ! అట్లాంటివాడి దగ్గరకు ఏ మొహం పెట్టుకు వెళ్లేది ? నేను మటుకు మనిషినిగానూ ! నాకు మటుకు మానాభిమానాలు లేవూ ? వస్తే ఏనాటికైనా వాడే రావాలి ! అంతే ! నే మాత్రం పోయ్యేది లేదు

"ఇలా అన్నాడు మీ నాన్న ! కానీ, ఒక్కటి, ఎంత దాచుకోవా లనుకున్నా, ఆయనలో, మమతకు, అభిమానానికీ మధ్య తీవ్రంగా సంఘర్షణ చెలరేగుతున్నది

విశ్వనాథం! రాత్రంతా నిద్రపోలా ! ఏమిటో ఆలోచిస్తూ, గొణుక్కుంటూనే తిరుగుతున్నారు. రాత్రి సరిగ్గా భోజనం గూడ చెయ్యలా !

ఆయన అటు వెళ్ళింతరువాత నరసమ్మ వచ్చి చెప్పిం దీ సంగతి ప్రస్తుతం నరసమ్మే ఆయనకు వండి, యిల్లు చక్కదిద్దుతున్నది

నర్సమ్మ !

రమణ ఆమెను పిన్నమ్మా అని పిలుస్తాడు. అలా అని ఆమెకు, రమణకూ బంధుత్వ మేం లేదు ఋణుబంధం తప్ప ! చిన్నప్పుడు రమణను ఆమె పెంచింది ఆమె ఎవరో, ఏమిటో ఈనాటికీ రమణకు తెలియదు తెలుసుకోవాలని ప్రయత్నించనూ లేదు ఇష్టమైనప్పుడు ఉంటుంది కానప్పుడు అంతర్ధాన మవుతుంది ఉన్నప్పుడు మాత్రం ఆ ఇంటికి ఆమె సర్వాధికారిణి

ఆయనలో జరుగుతున్న అంతః సంఘర్షణ రానురాను తీవ్ర మవుతున్నది ఎప్పుడన్నా వీలు చేసుకుని ఆయన దగ్గరకు వెళ్తున్నా! ఒక్కోసారి ఉన్న స్థితిలో మరోసారి ఉండటంలా ! ఆమధ్య ఒకసారి వెళ్తే యింట్లో లేడు నర్సమ్మే ఉంది.

ఎక్కడికి కెళ్లాడని అడిగా.

గుళ్ళోకి

నిజమా !

ఇలారా ! అని వెంట తీసుకుపోయింది.

"మేడమీది గదిలోకి వెళ్ళాం అక్కడ మీ అమ్మ పెద్ద ఫోటో ఉంది గదూ ! ఆ పటాన్ని

సిద్ధమకరధ్వజము.

శరీరములకు పటుత్వము,
కాంతపుష్టి, బలము కలుగ జేయును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ఆలమూరు పోస్టు ★ చింతలూరు. ★ తూర్పుగోదావరి జిల్లా.

ఏజెన్సీ :- 2, రతన్ బజారు, మద్రాసు-2.



మద్రాసు ఏజెంట్లు : మెసర్సు బలభాయ్ & కంపెని. మద్రాసు.
ఎసుమతి వివరాల కన్నిటికి మెసర్సు ఎం. ఎం. ఖంభట్‌వాలా అహమ్మదాబాద్ వారిని సంప్రదించండి. స్టాకిస్టులు శ్రీకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్సు, పాలచెట్టు రోడ్, శ్రీకాకుళం. మెసర్సు : గుండుఅక్కిరాజు &సన్సు, భీమవరం.

యాదృచ్ఛికం

బాగుచేయించి చుట్టూతా చిన్న చిన్న ఎలక్ట్రిక్ లైట్లు పెట్టి ఉన్నాయి ఓ పూలమాల, పటం ముందు అగరుబత్తి వెలిగించినవి ఉన్నాయి. ఇంకా కుంకుమ, పసుపు యివన్నీ గూడా ఉన్నాయి.

"నాకేమీ అర్థంగాలా !"

"క్రింద వంటగది, ప్రక్కనున్న గదిలో ఇన ప్పెట్టె ఉన్నదాంట్లో, పూజామందిరం ఏర్పా టైంది అందంగా ఉన్న ఓ కొయ్య మందిరం, అందులో సీతారామలక్ష్మణ ఆంజనేయ సహిత విగ్రహాలూ, ఇంకా లక్ష్మీదేవి, వెంకటేశ్వర స్వామి, బ్రహ్మంగారి పటమూ యివన్నీ ఉన్నయ్! పైన దణ్ణెముకు పట్టుబట్ట ఆరేసి ఉంది. క్రింద యివతలగా ఓ చిన్న పీటమీద భగవద్గీత, తాళాలు తదితరపూజాసామగ్రులు ఉన్నయ్.

"అప్పుడు అర్థం చేసుకున్నా పరిస్థితంతా !

నెలబట్టే, ఈ పూజా పునస్కారాలు, చన్నీళ్ల స్నానమూ, నేలమీద గుడ్డ పరుచుకునే నిద్ర పోవటమూ, భగవద్గీత పారాయణ ... ఏమిటో అంతా అగమ్యంగా ఉంది. ఇన్ని చేసి, వాచేతి కూడు. ఎవర్నయినా మంచి వంట బ్రాహ్మణ్ణి మాట్లా డతానంటే 'ఏమీ వద్దు, నువ్వు చాలు నాకు' అని అన్నారు !" అనంది నర్సమ్మ.

"ఇంతకీ నువ్వేకులం నర్సమ్మా !" ఆమా టడిగేసరికి, అక్కడ్నుంచి వెళ్లిపోయింది.

"కాసేపుండి, నే బయటి కెళ్తుంటే మీ నాన్నగారే ఎదురొచ్చారు. మొహాన ఆంజనేయ స్వామి సింధూరం, చెవుల్లో పూలు, మెళ్లో రుద్రాక్షమాల, మనిషి బాగా చిక్కిపోయి ఉన్నారు చేతిలో బాలకృష్ణుని బొమ్మ చూపించి "ఎలా వుంది ?" అనడిగారు.

బాగానే ఉంది.

చూడు ! ఈ బొమ్మే యింత అందంగా, బావుందే ముద్దొస్తూ ! నిజంగా ఆ బాల కృష్ణుడు యింకెంత బావుండేవాడో ? అలాగే ఆలోచిస్తూ, ఎటో చూస్తూ నిలబడ్డారు ఆయన!

"ఆయన్ను ప్రస్తుతం నువ్వు చూస్తే విస్తు పోతావ్ ! చాలా చిక్కిపోయ్యారు. బుగ్గలన్నీ పీక్కుపోయ్యాయి. కళ్లల్లో, మాటల్లో యిదివర కున్న గాంభీర్యం, వాడితనం, అన్నీ అదృశ్య మైనాయి. ఇంతగా ఆయన ఎందుకు మార్పుకు ప్రయత్నిస్తున్నాడో అర్థంగాలేదు.

ఇదో చూడు విశ్వనాథం! మంచి ఉయ్యాల వొకటి కావాలోయ్ ! నీకు తెలిసినచోట ప్రయ త్నించు ఏం ! మర్చిపోతావా ?

ఎందుకు ?

ఎందు కేమిటయ్యా ! ఈ బాలకృష్ణుణ్ణి రోజా జోలపాడి నిద్రపుచ్చొద్దూ ! లేకపోతే మా చిన్నతండ్రి మారాము చెయ్యడు ! అని ఆ బొమ్మను ముద్దుబెట్టుకున్నారు ఆప్యాయంగా.

మీ రమణకు కొడుకు పుట్టాడు ! తెలుసా ?

నిజంగానా ! ఒక్కసారి ఆయన కళ్లల్లో విద్యుత్తు వెలిగింది. ఒళ్లంతా, ఎందుకో ఉబి

కింది ! అంతా క్షణం.

ఎప్పుడు పుట్టాడు ! నాకు చెప్పలేదేం. ఇన్నాళ్ళబట్టీ. ఎలా ఉంటాడు ఏమిటో పోదా మంటే వీలు చిక్కటంలా ఈసారైనా పోయి రావాలి. కొడుకుతో పగ గాని, మనమడితో నాకేం ఉంది ! ఏమంటావు ?

నిజం, మనమడిని తెచ్చుకోండి.

వూరుకుంటావా ఏమిటి ? వాడ్ని నా యిష్టం వచ్చినట్లు పెంచుతాను, ఏమంటావ్ ! వీడు ఎలాగూ . నా మాట . వినలేదుగదూ ! వాణ్ణయినా జాగ్రత్తగా పెంచాలి! అయినా విశ్వనాధం ! ఇంత బంగళాలో నేనూ నర్సమ్మేనా ఉండాల్సింది ! కొడుకూ, కోడలూ, పిల్లలూ అంతా కళకళ లాడుతూ ఉండాల్సింది పోయి. ఏమిటీ నిశ్శబ్దం ! పిడిరాళ్లలా యిద్దరం ! రవణకు మటుకు యింత ఆస్థి ఉండి, వెధవ అణాకానీ ఉద్యోగం చెయ్యాల్సిన అగత్య మేమిటి ? నామాట వినలేదు గానీ, ఏ కలెక్టర్లో, డైరెక్టర్లో చెయ్యకపొయ్యానా ?

జరిగిందేదో జరిగిపోయింది. యిహనైనా అంతా ఒకచోట ఉండండి !

నాకూ అలానే అనిపిస్తుంది విశ్వం ! నాకు మటుకు కొడుకు, కోడలు హాయిగా తిరుగుతుంటే చూడాలని లేదూ ! అది పోతూ, పోతూ నాచేత ఒట్టు కూడా వేయించుకుంది, "వాడికి ఏ కష్టం రాకుండా పెంచుతారు గదూ ! .... యిహ అన్నీ మీరే ! ... మరో భార్యని మీరు తెచ్చుకున్నా వాడిని మాత్రం కష్టపెట్టకండి. అదే కావాల్సింది నాకు. నామాట కాదనకండి ! ఎన్ని జన్మ లెత్తినా, ఏ లోకాన ఉన్నా, మీ సాన్నిహిత్యాన్ని మీతో గడిపిన రోజుల్ని మర్చిపోలేను. అని అంది విశ్వం ! కానీ యిచ్చిన మాట దక్కించుకోలేకపోయినా ! కనీసం వాడు మాత్రం నా సంగతి తెలుసుగా, తెలిసీ తొందరపడట మెందుకు చెప్పు !

ఇదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే, నీకు యీ విషయా లన్నీ తెలియవు. ఎంతగా ఆయన హృదయం క్షోభపడి నలిగిపోతున్నదో తెలియ చెప్పటానికి ! ఆయన చేసే పూజలూ, స్నానాలు, ప్రతిచర్య, నీ నుంచి ఆశించిన సౌఖ్యానికి కలిగిన నిరాశను కప్పిపుచ్చుకోటానికే ! నీ ఆ చర్యవల్ల తనకేం నష్టంలేదనీ, తెలియచెయ్యాలని లోకానికీ, మనసులో నుండే ఆశను నిరాశను ఈవిధంగా దాచుకుంటున్నాడు. కానీ ఆ ముసలి గుండెలో నీకోసం ప్రతిభాగం తపించిపోతున్నది. ఇలాగే కొన్ని రోజులు గడిస్తే పరిస్థితు లెంత విషమంగా మారుతాయో వూహించలేను

ఇదీ విశ్వం ఉత్తరం

ఉత్తరంలోని విషయాలు, జీవితంలోని సంఘటనలు అన్నీ ఒక్కసారి పర్యాలోకనం చేసుకుంటే, చాలా ఆశ్చర్యకరంగా అవుపడ్డవి రమణకు

చాలా చిన్నవిషయాలమీద తండ్రీ, కొడుకులు, అనుబంధాలు, ఆత్మీయత తెంపుకుని వేరైపోవటం ఆశ్చర్యమే. కానీ ఆ పశ్చాత్తాపం మూడు సంవత్సరాలక్కానీ అనుభవంలోకి రాలేదు

ఆపూట ఆఫీసుకి సెలవు వ్రాసి, భార్య యామినిని, కొడుకును తీసుకు బయలుదేరాడు తండ్రి దగ్గరకు.

దారిలో కూడా ఆలోచిస్తూనే ఉన్నాడు రమణ, తను యిద్దరిమధ్యగల వైరుధ్యానికి గల కారణాలు

యామినిని రమణ ప్రేమించాడు. యిది లోకానికి తెలిసిన యథార్థం!

యామిని తండ్రి జూదరి, త్రాగుబోతూ, పైగా దొంగ కూడా ! పేరు వీర్రాజు.

వీర్రాజు, వెంకటరత్నం గారలు దూరపు బంధువులు, అంతకుమించి స్నేహితులు.

కానీ ఆ స్నేహం, ఆ బంధుత్వం, ఒకానొక సందర్భంలో అక్కరకు రాలా !

వీర్రాజు భార్య, భర్త దరలవాట్లకు, చెడు నడతకు బాధపడ్డది. సహించినన్నాళ్ళు, సహించి వూరుకుంది.

జీవనం సాఫీగా జరగటమే కష్టంగా ఉన్న గడ్డురోజుల్లో భర్త దుబారా ఆపటానికి ఆమె ప్రథమ యత్నంగా వెంకటరత్నంగారి సహాయాన్ని అర్థించింది

వెంకటరత్నంగారు మిత్రుణ్ణి హితుడిగా, స్నేహితుడిగా చెప్పి చూశారు. ఫలితం నాస్తి. ఆఖరి యత్నంగా అధికారపు హోదాతో వీర్రాజుగారిని జూదరిగా పట్టుకున్నారు.

"మానం, అభిమానం ఉన్నవాడికి యింతకన్నా అప్రతిష్ఠ లేదు రాజూ ! మనిషి, మర్యాదగా, మంచిగా బ్రతికితేనే మానవజన్మ సార్థకం. చూడు, ఈ వెధవ పనులవల్ల లోకంచూపులో చులకన గావటం, తప్ప ఫలిత మేముంటుంది ? ఇప్పటికైనా సక్రమంగా నడుస్తానంటే విడుదల చేయిస్తాను లేదా, నా బాధ్యత విషయంలో బంధుత్వానికి! స్నేహానికి విలువ వుండదు"

అని వెంకటరత్నంగారు హితబోధ చేశారు. వీర్రాజు ఏమి మాట్లాడలేదు. నిశ్చలంగా నిలబడ్డాడు. మౌనాన్ని అంగీకారంగా యెంచి వీర్రాజును విడుదలచేయటం జరిగింది.

కానీ నిజంగా వీర్రాజు హృదయం, పరివర్తన పశ్చాత్తప్తత చెందలేదు. అభిమానం ఆవేశం ప్రతీకారవాంఛ చెలరేగినయ్ ! తనకున్న అధికారాన్ని ఈ విధంగా తనమీద ప్రయోగిస్తున్నాడనే దురూహ కలగటం జరిగింది. ఫలితంగా, ఇంటికి వెళ్ళిందే తడవుగా, భార్యను చితకతన్నాడు. నెలలు నిండిన ఆ మాతృమూర్తి, నిలువునా కూలి ప్రాణాలు విడిచింది

ఆ దృశ్యం చూసి వెంకటరత్నం చలించాడు నిండు గర్భవతి ఒక దుర్మార్గుడి దౌష్ట్యానికి బలైపోయింది. చిక్కి, శల్యావశిష్టమైన ఆమె మరణం చూస్తే దేహం కంపించిపోయింది, చూచిన జనానికి

ఇదంతా జరిగిన నెలరోజులకు వీర్రాజు యావజ్జీవిత ఖైదీ కావటం, యామిని బోర్డింగ్ స్కూల్లో జేరటం జరిగింది.

ఇదంతా యామిని చిన్నతనంలో జరిగింది. అప్పటికి రమణకు పధేళ్ళు, చూచాయగా అన్నీ జ్ఞాపకమే.

(39-వ పేజీ చూడుడు)

శ్రీబాలాంజనేయప్రశ్న

మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూ 8 పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.

మీ అందానికి

గ్లోరియా అనేసౌందర్యపోషక ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని లేతదనాన్ని కాంతిని తెచ్చును మొటిమలు మచ్చలు ముడుతలు, ఎండకువచ్చిననలుపును పోగొట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీఅందాన్ని రోజు రోజుకీ ఎక్కువ చేయును మొదటి పూతలోనే కొంత అందము వచ్చును వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును

జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, (ఆంధ్ర)

దుర్గా ప్రెస్

హోమ్ సినీప్రొజక్టర్ 15రు/లకే



అద్భుతమైన గృహవినోద సాధనము, కల్పన, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజక్టరుతో మీ యింటియందే చూడండి. ఇది టార్చితో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటితో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవముగా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యము కలుగును అనేకులు ఆకర్షింపబడుదురు. ధర రు 15/- 40 అ॥ ఫిలిం 4' X 3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టీ ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్స్ స్పెషల్ ప్రొజక్టర్ ధర రు 25/- 60 అ॥ ఫిలిం & 4' X 3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టీ ఉచితం. పోస్టేజి రు. 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA CORP. (Regd)
2194 Kalyanpura, Turkman Gate, (12)
DELHI-6.

యామినిని ప్రేమించి మనసిచ్చాడు రమణ.

యామినీ వాళ్ళ కుటుంబ మంటే ఒక విధమైన సానుభూతి ఉంది రమణకు. అది, జాలి గాదూ, అభిమాన మంతకన్నా గాదు. తల్లీ, తండ్రీ లేని అనాథ యామిని తల్లి దారుణంగా చనిపోయింది. తండ్రి ఖైదులో ఉన్నాడు అందుకనే రమణకు యామినిమీద సానుభూతి కలిగింది

అక్కడ ప్రారంభమైంది తండ్రీ కొడుకుల మధ్య మనస్పర్థ.

అడ్డమైనవాడి కూతుర్ని ప్రేమించటమేనా? అదేం కుదరదు. నే చూసి నాకు నచ్చి చేసుకోమన్న పిల్లని తప్ప, చేసుకోటానికి వీల్లేదు." వెంకటరత్నంగారు గర్జించారు.

యామినిని తప్ప మరొకర్ని ఈ జన్మలో చేసుకోను.

అయితే నీ యిష్టం. ఆ పెళ్లితో నీకూ, నాకు సంబంధమూ తెగిపోయిందని మాత్రం తెలుసుకో.

వెంకటరత్నంగారు అలాగని వెళ్లిపోయారు అక్కడనుండి. రమణ మాత్రం, ఆలోచనలో పడిపొయ్యాడు

వెంకటరత్నంగారు కూడా ఆలోచించారు. యామిని వీర్రాజు కూతురు అవటం తప్ప తనకు తెలిసినంతవరకు మంచి లక్షణాలు గలదే! వాడికిష్టమైన అమ్మాయిని కోడలుగా తేవటమే మంచిదన్న నిర్ణయానికి వచ్చారు. అదేమాట కొడుక్కి చెబుదామన్న భావమూ ఉంది ఆయనకు

తీరా ఆయన కొడుక్కోసం వెతికేసరికి రమణ యింట్లోంచి వెళ్ళిపొయ్యాడు.

వెంకటరత్నంగారి అహం దెబ్బతిన్నది. తన మాట వినకుండా, తనను మంచి మార్గానికి తేకుండా, అన్నీ వదులుకు వెళ్లాడన్న భావమూ, మరుక్షణం "కానీ చూద్దాం. ఎంతవరకో వీడి ఆవేశమూ" అన్న నిర్ణయానికి వచ్చారు.

అంతా విన్న విశ్వం "తొందరపడ్డావు రమణా! నిదానించి ఆయన్ను ఒప్పించాల్సింది. అంతగా కాదూ కూడదంటే ఈ పని అప్పుడే చెయ్యాల్సింది" అని అన్నాడు.

"లాభంలేదు విశ్వం! ఆయన మాటకు తిరుగులేదు ఆయన తత్వం అంతే. ఆయన పెద్దరికానికి భంగం కలిగితే సహించలేడు. ఆ ఉద్యోగమూ ఇన్నాళ్ల జీవితమూ ఆయన్నలా తయారు చేసివయ్" అన్నాడు రమణ.

"నావల్ల మీ రిద్దరు వేరవటం బాగాలేదండి. ఆయన అంగీకారం తీసుకుంటే బాగుండేది" అన్న యామిని మాట, దూరలేదు.

పెళ్లి దేవాలయంలో జరిగిపోయింది. విశ్వనాథం బరువు భారంనెత్తినవేసుకు జరిపించాడు పెళ్లికి ముందు విశ్వనాథం వెంకటరత్నంగారి దగ్గర కెళ్లాడు "జరిగింది మర్చిపోండి. ఇప్పుడు మీరు వస్తే వాడు అన్నీ మర్చేపోతాడు. అంతా సలక్షణంగా ఉంటుంది. రండి పోదాం" అని బతిమిలాడాడు.

"నువ్వెళ్లు విశ్వం! కడుపున పుట్టిన బిడ్డకే లేని అభిమానం నీ కెందుకు వెళ్లు! వాడిమీద కోపమూ లేదు, అభిమానమూ లేదు, నాకు.

యాదృచ్ఛికం

(27-వ పేజీ తరువాయి)

కొడుకనే బంధాన్ని ఎప్పుడో త్రెంపుకున్నా!" కళ్ళు తుడుచుకున్నారు వెంకటరత్నంగారు.

"పెద్దవారు. మీరు అలా అంటే ఎలా! ఎన్ని జరిగినా వాడు మీ కొడుకు కాకపోతాడా?"

"ఆస్తికి మాత్రమే కొడుకు!"

విశ్వనాథం మారు మాట్లాడలేక పోయినాడు. అలా గడిచిపోయింది, రమణ వివాహం.

వెంకటరత్నంగారి ప్రవర్తన గమనించిన రమణ మరే అనుబంధమూ పెట్టుకోదలచుకోలా తండ్రితో! ప్రయత్నించీ, ఫలితం లేదని అతని వూహ.

ఇదంతా కళ్లముందు మెదిలింది, వెంకట రమణకు

"లేవండి, స్టేషనొచ్చింది. ఏమిటో ఆలోచిస్తున్నారు" యామిని మాటలకు ఉలిక్కిపడి బండి దిగాడు

ముందు కబురు చెయ్యకపోవటంవల్ల స్టేషనుకు విశ్వనాథం రాలేదు

వెంకటరత్నంగారు పూజ ముగించుకొని అన్నీ సర్దుకుని గుళ్లోకి పోయే ప్రయత్నంలో ఉన్నారు.

"నర్సమ్మా నే నలా దేవాలయాని కెళ్తున్నా" అని కేకేసి హాల్లో కొచ్చేసరికి ఎదురుగా రమణ, యామినీ ఉన్నారు.

వెంకటరత్నంగారు మొదట ఆశ్చర్యపోయివారు. కల గాదుగదా అన్న అనుమానమూ వచ్చింది. దేదీప్యమానంగా వెలుగుతూన్న లైట్ల ముందు కల అన్న అనుమానం కల్లగా అనిపించింది.

క్షణం తండ్రీకొడుకులు ఒకర్నొకరు అలాగే రెప్పవాల్చకుండా చూసుకున్నారు.

ఇద్దరి మనుసలు అర్ధమైనాయి.

యామిని యిద్దర్నీ చూస్తూ నిలబడ్డది.

"అరెరె! యిదేనా రావటం రమణా! రారా! అలానే నిలబడ్డావేం, పద మేడమీదికి .... మిమ్మల్నే. అలా నిలబడ్డారేం, మనవడ్ని అందుకోక" అని నర్సమ్మ అనేదాకా అలానే ఉన్నా రంతా.

యామిని మామగారికి పిల్లవాణ్ణి అందించి మామగారి పాదాలకు నమస్కరించి "మా తప్పులుంటే క్షమించండి" అనంది.

రమణ తలొంచుకు నిలబడ్డాడు.

వెంకటరత్నంగారు ఏదో అనబొయ్యేసరికి చంకలో మనవడు తమాషాగ్గా ఉన్న మీసాలు కటిక్కిన లాగాడు.

"అమ్మా! .... ఉండరా బాబూ! ఆ మీసాల పని అయిపోయింది. తీసేస్తాలే!" అని గుండెల కద్దుకున్నారు.

"అలాగే ఏం కుదరదు. తీరా మనవడు వచ్చింతర్వాత అవి తీసేయిస్తానంటే ఎలా? వాడేంబెట్టి ఆడుకుంటాడు?" అన్న నర్సమ్మ మాటలకు అంతా నవ్వుకున్నారు.

పునస్సమాగమం యింత శుభంగా జరిగినందుకు అంతా సంతోషించారు.

ఆమర్రోజు విశ్వనాథం షాపులో కూర్చున్నాడు. రమణ కూడా ప్రక్కనే ఉన్నాడు.

"అయితే ఉద్యోగమునకు రాజీనామా యివ్వటం ఖాయమేగా!"

"తప్పదుల్లా ఉంది. ఆయన యిక్కడే ఉండమంటున్నాడు! తెలుసుగా, ఆయనమాట కాదంటే మళ్ళీ అదొక పేచీ.

"అంతే!"

ఇంతలో షాపు కుర్రాడు విశ్వనాధానికి వో చీటీ అందించాడు. అది చూడంగానే "అరేయ్! ఆయనున్నాడేమో చూడు పద!" అని కుర్రాణ్ణి పురమాయించి విశ్వం వీధిలో కొచ్చాడు. అటూ యిటూ చూశాడు. వెతుకుతున్న మనిషి కనుపించలేదు.

"ఏమిటిరా! ఎవరొచ్చారు!" రమణ కూడా బయటకొచ్చి అడిగాడు.

విశ్వం రమణ కళ్లల్లోకి చూసి చీటీ చేతికిచ్చాడు.

"విశ్వనాథం గారికి!"

నేను ఎవరో మీకు తెలియకపోవచ్చు. యామిని నా కూతురు. ఆదరించి నా పిల్లను కోడల్ని చేసుకున్నారుట వెంకటరత్నంగారు. వారి దయకు సర్వదా కృతజ్ఞుణ్ణి. దూరంగా ఉండి వాళ్లను చూసి వచ్చాను. అంతకు మించి అదృష్టం నాకు లేదు. ఈ సంగతి వాళ్లకు చెప్పండి. ముఖ్యంగా మా అమ్మాయికి! ఇహ నా కోసం వెతకొద్దు!

వీర్రాజు. ★

ఓ ముసలావిడ మొట్టమొదటిసారి విమానప్రయాణం చేయటం తటస్థించింది. ఆమెకు చాలా గాబరాగా ఉంది. లోపలికి వెళ్లి కూర్చుని పదినిముషాలయిన తరువాత కిటికీలోంచి చూచి తోటిప్రయాణికునితో "త్వరలోనే విమానం ఎంతపైకి పోయిందండీ! అప్పుడే క్రింద ఉన్న మనుష్యులు చీమల్లాగా కనిపిస్తున్నారు కదూ!" అంది.

అతడు నవ్వుతూ "అవి చీమలేనండి మనం ఇంకా భూమిమీదే ఉన్నాము" అన్నాడు.

ఆర్. సరస్వతి (హైదరాబాదు)